కర్నూలు I నంద్యాల
వార్త
12 మే, 2023 శుక్రవారం పేజీలు 4

# పురాతన కట్టడాన్ని కూల్చివేసిన ఆలయ అధికారులు..!



పురాతనమైన భూదేవి సత్రాన్ని కూల్చివేసిన ఆలయ అధికారులు

**మహానంది, మే 11, ప్రభాతవార్త:** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందిలో పురాతనమైన రాతి కట్టడాలను రాత్రికి రాత్రే ఆలయ అధికారులు కూల్చివేశారు. భూదేవి సత్రం అతిపురాతనమైన సత్రం. గతంలో మహాశివరాత్రి బ్రహోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్నదానం అక్కడ నిర్వహిస్తుంటారు. అయితే ఆలయ అధికారులకు ఆ సత్రం ఎందుకు అడ్డువచ్చిందో కానీ అర్థాంతరంగా కూల్చివేశారు. ఆలయ అభివృద్ధి పేరుతో పురాతన కట్టడాలను తొలగించడం పెద్ద ఎత్తున విమర్శలకు దారితీసింది. ఏమైనప్పటికి క్షేత్రంలోని పురాతన కట్టడాలని కాపాడాల్సిన అధికారులు తొలగించడంతో అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మానవత్వం చాటుకున్న.. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, మే11, ప్రభాతవార్త:** కీ.శే.కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వికలాంగులకు వీల్‌ఛైర్స్‌ను గురువారం పంపిణీచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రెండు రోజుల క్రితం బీసీ కాలనీకి చెందిన యువకులు వచ్చి తమకు తెలిసిన కుటుంబాలల్లో అంగవైకల్యం, మతిస్థిమితంలేని వికలాంగులు ఉన్నారని పూర్తిగా మతిస్థితిమితం లేకుండా నడవలేని పరిస్థితుల్లో ఉన్నారని బయటకు తీసుకువెళ్లడానికి చాలా ఇబ్బందిపడుతున్నామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుళరెడ్డికి తెలుపగా వెంటనే స్పందించి అలాంటి వారికి మనం ఎప్పుడు అండగా ఉండాలని వికలాంగులకు కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీల్‌ఛైర్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, ఫైరోజ్, అత్తార్ అఖిల్, కరీమ్, సికిందర్, అబ్దుల్ల సయ్యద్, ఆసిఫ్, మాబాషా, సలీమ్, ఫయాజ్, తహీర్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ పరేషాన్..!

**సబ్సిడీ బియ్యం సరఫరాలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో సరఫరా అయిన బియ్యానికి గోడౌన్ లో ఉన్న స్టాక్‌కు వ్యత్యాసాలు ఉంటున్నాయని విమర్శలు వచ్చేవి.... అయితే తాజాగా అంతకు మించిన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గోడౌన్ ఇంచార్జ్ డీలర్లకు ఇవ్వాల్సిన బియ్యంలో తప్పుడు తూకాల అందించి మోసగిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. అంతేగాక సదరు గోడౌన్ ఇంచార్జి రేషన్ డీలర్లను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్న విమర్శలు ఉన్నాయి. ఈ విషయాలపై రేషన్ డీలర్ల అసోసియేషన్ జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన జెసి విచారణకు ఆదేశించారు. ఇక్కడ వరకు అంతా బాగుంది...**

విచారించాల్సిన అధికారులు గోడౌన్ ఇన్చార్జి తరఫున వకాలా పుచ్చుకున్నట్లు రేషన్ డీలర్లను సర్దుబాటు చేశారు. విచారణ అంటే వేరువేరుగా పిలిచి ఏం జరిగిందో తెలుసుకొని స్టేట్మెంట్ రికార్డ్ చేయాలి. అయితే తాజా విచారణ మాత్రం ఒక చిన్నపాటి పంచాయతీలాగా అందర్నీ గుంపుగా పెట్టి సరే మీ సమస్య ఇది... ఈసారి జరగదు.... మీరు ఈసారి ఇలా చేయొద్దండి... అంటూ సర్దుబాటు చేశారు. కానీ డీలర్లు చెప్పిన వివాదాలను రికార్డు చేసి విచారణ నివేదికను జాయింట్ కలెక్టర్కు అందించే ఉద్దేశం కనిపించలేదు. విచారణ పూర్తయిందంటూ సంతకాలు చేయమని డీలర్లను బలవంతం చేశారు. ఆరోపణలు ఎదురొ్కంటున్న గోడౌన్ ఇంచార్జి ముందే సంతకాలు చేయమనడంతో.... సంతకం చేయకపోతే సదరు అధికారి పగపట్టి వేధించే అవకాశం ఉందన్న భావనతో వారు సంతకాలు చేశారు. పక్కకు వచ్చి విచారణ చేపట్టిన అధికారులు కుమ్మక్కయ్యారంటూ విమర్శించారు. రేషన్ గోడౌన్ ఇన్చార్జికి జిల్లా సివిల్ సప్లై అధికారులు వత్తాసు పలికారన్న విమర్శలు వెల్లి వచ్చాయి.

- స్టాక్ పాయింట్ లో తప్పుడు తూకాలు
- గోడౌన్ నుంచే దారి మల్లుతున్నట్లు ఆరోపణలు
- అధికారులతో డీలర్లకు వివాదం
- గోదాము ఇంచార్జిని బదిలీ చేయాలంటూ.. జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు





• వివరాలు 2లో

**కర్నూలు, ప్రభాతవార్త :**

## ఈతకు వెళ్లి బాలుడు మృతి..!



**మిడుతూరు, మే11, ప్రభాతవార్త ;** మండలంలోని నాటి గ్రామానికి చెందిన సాయికుమార్(08) అనే బాలుడు సమీపంలోని నాపరాతి గనుల్లో ఈతకు వెళ్లి మృతి చెందాడు. వడ్డే శివ, భరతమ్మల ఒక్కగానొక్క కుమారుడు సాయికుమార్ స్థానికంగా పాఠశాలలో మూడో తరగతి చదువతున్నాడు. గురువారం మృతుడు తన తోటి స్నేహితులతో ఈతకు వెళ్లాడు. అయితే సాయికుమార్ ఈత రాకపోవడం వల్ల నీళ్లలోనే ప్రాణాలు వదిలాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు.

## ప్రజలందరు సుఖ:సంతోషాలతో వర్ధిల్లాలి

### - మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు, మే 11, ప్రబాతవార్త :** ప్రజలందరు సుఖ:సంతోషాలతో వర్ధిల్లాలని గద్దెరాళ్ల శ్రీ మారెమ్మ అవ్వను కోరుకున్నట్లు మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. గురువారం ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండలంలో ఉన్న గద్దెరాళ్ల గ్రామంలో గద్దెరాళ్ల మారెమ్మ అవ్వ దేవస్థానం నందు మంత్రి గుమ్మనూరు జయరాం, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైకాపా కార్యకర్తలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వెంకటాపురం గ్రామంలో శివాలయం ఆలయం నందు మంత్రి జయరాం, మంత్రి సోదరుడు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ మల్లికార్జున, గోవర్ధన్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## ఒక్క చాన్స్ అంటే నమ్మారు.. ఏం జరిగిందో చూడండి..!

- : సీమ రైతాంగపై కనికరం లేని కఠినాత్ముడు జగన్ - నారాలోకేష్
- : జూపాడుబంగ్లాలో ఉత్సాహంగా కదిలిన పసుపుదళం

**ఒక్క చాన్స్ అంటే నమ్మి వైఎస్ఆర్ పార్టీకి ఓట్లు వేయడంతో నేడు ఏం జరుగుతుందో చూడండని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువగళం పాదయాత్ర నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజక వర్గంలోని జూపాడుబంగ్లా మండలంలోకి 96వ రోజు గురువారం ప్రవేశించడంతో తెదేపా కార్యకర్తలు ,నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని లోకేష్‌కు అడగడుగునా బ్రహ్మరథం పట్టారు. పాదయాత్రలో పసుపు దళం ఉత్సాహంగా లోకేష్ వెంట కదిలింది.**

**జూపాడుబంగ్లా, మే 11 , ప్రభాతవార్త :** మండ్లెంలో టిడిపి నాయకుడు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర ంలో కార్యకర్తలు లోకేష్‌కు గజమాలతో స్వాగతం పలికారు. తర్వాతరు క్రాస్ రోడ్డు వద్ద గ్రామస్థులు యువనేతను కలిసి సమస్యలు విన్నవించుకు న్నారు. మండ్లెం గ్రామ రైతుల జలదీక్షకు లోకేష్ సంఘీభావం ప్రకటించారు. మండ్లెం భాషా ్కరాపురం గ్రామాల రైతుల పొలాలకు నాగటూరు ఎత్తిపథకం నుండి సాగునీరు అందించాలని రైతులు లోకేష్ ద ృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన టిడిపి అధికారంలోకి రాగనే రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో జగన్ అధికారంలోకి వచ్చాక కొండలు, గుట్టలు, వాగులు, వంకలన్నీ మాయ మైపోతున్నాయన్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలతో అడ్డగోలుగా దోచుకోవడం వైకాపా నాయకులకు నిత్యక ృత్యంగా మారిందన్నారు. భాదితులపైనే ఎదురు కేసులు పెట్టడం రాజారెడ్డి రాజ్యాంగం ప్రత్యేకతని ఎద్దేవ చేశారు. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం పెట్టిన తపుడు కేసులన్నింటిని ఎత్తివేస్తా మన్నారు.క ృష్ణా నది చెంతనే వున్న మండ్లెం ప్రాంత రైతుల పొలాలకు సాగునీరు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ రైతాం గాంపై కనికరం లేని కఠినాత్ముడు





జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. విద్వంసక పాలకుడు జగన్ వినాశక చర్యలకు ప్రత్యేక సాక్షి తంగడంచలో నిలిచిపోయిన జైయిన్ ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నారు. అనంతరం బిసిలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గ న్నారు. ఈ సందర్భంగా బిసిలు అడిగే ప్రశ్నలకు ఆయన సమయస్పూర్తితో జవాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఏరాసు ప్రతాపరెడ్డి, భూమా అఖిలప్రియ, నంద్యాల పార్లమెంట్ నియో జక వర్గం ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి కాకర్ల చిన్న వెంకటస్వామి, బండిజయ రాజు, జయసూర్య, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, గిరీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, రవి

## యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి..!

### ఆ ఎమ్మెల్యేని వేధిస్తున్నాడు - ఎంఎస్ రాజు

**కర్నూలు, మే 11, ప్రభాతవార్త :** బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యూట్యూబ్ స్టార్ అని... నందికొట్కూరు ఎమ్మెల్యేని మానసిక క్షోభకు గురిచేస్తున్నాడని ఎంఎస్ రాజు విమర్శించారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు సంచలన ఆరోపణలు చేశారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఒక సైకో, ఒక ఉన్మాది అని విరుచుకుపడ్డారు. హత్యలు చేసి జైలుకెళ్లి వచ్చిన ఒక హంతకుడిని యూట్యూబ్‌లో కూర్చోబెట్టి స్టార్‌ను చేసి జనాల మీదకు వదిలితే రక్తం తాగక మరేం చేస్తాడని ఎంఎస్ రాజు మండిపడ్డారు. శాప్ ఛైర్మన్ పదవిని తాలిబన్ల చేతిలో పెట్టారని ఆయన విమర్శించారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఒక సోషల్ మీడియా, యూట్యూబ్ స్టార్ అన్నారు. ఎమ్మెల్యే ఆర్థర్ ని.. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. బైరెడ్డి సిద్ధర్థ రెడ్డి సైకో, ఉన్మాది అని సొంత కుటుంబసభ్యులే ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**ప్రజలెన్నుకున్న వ్యక్తిపై నేరస్తుడి పెత్తనమేంటి..?**

నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ ని బైరెడ్డి అప్రతిష్టపాలు చేయడం దుర్మార్గం. నందికొట్కూరు లో దళిత ఎమ్మెల్యే ఉన్నాడు. ఎమ్మెల్యేని బలహీన పరచడం అధిపత్య పోరులో భాగమే అన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్‌ను యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నాడు. మానసిక క్షోభకు గురిచేస్తున్నాడు. ఎమ్మెల్యే ఆర్థర్ ను పర్యటనలకు పోకుండా అడ్డుకుంటున్నాడు. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేని అప్రతిష్ట పాలు చేస్తున్నాడు. దళిత ఎమ్మెల్యేను పబ్లిక్ లో అగౌరవపరుస్తూ, అధికారుల దగ్గర హేళన చేస్తున్నాడు. మున్సిపల్, ఎమ్మార్వో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో వైసీపీ నేత బైరెడ్డి



సిద్ధార్థ రెడ్డి అనుచరులు ముఠాగా ఏర్పడి దందాలు చేస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్.. జగనన్న ఇంటి పట్టాల పేరుతో అవినీతికి పాల్పడ్డాడు. అక్రమాలకు పాల్పడుతున్న యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని శాప్ ఛైర్మన్ గా చేశారు. యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి చెందిన ముఠా నాయకుల ఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయింది. అనేక అక్రమాలకు పాల్పడుతున్న యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ని శాప్ ఛైర్మన్ గా చేశారు. తాలిబన్ల చేతిలో క్రీడా రంగాన్ని పెట్టినట్లుగా ఆంధ్రప్రదేశ్ శాప్ ని ఇతని చేతుల్లో పెట్టడం జరిగింది. ఓ యువనేత అకృత్యాలకు శాప్ అడ్డాగా మారిందని ప్రతి ఒక్కరు అంటున్నారు” అని ఎంఎస్ రాజు ఆరోపించారు.

## అర్హులందరికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే శిల్పా

**బండిఆత్మకూరు, మే 11, ప్రభాతవార్త:** అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు 95వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మండలంలోని పార్నపల్లె గ్రామంలో ప్రారంభించారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి లబ్దిదారులకు వివరించారు. అరు ్హలైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అశయమ న్నారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి పరమవాదిగా పనిచేస్తున్నారు. ఎనో ్న మంచి పనులు చేస్తు పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో



మరోసారి జగన్ ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు దిలీప్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, సర్పంచ్ షబ్బీర్ అహ్మద్, ఉప సర్పంచ్ రామలింగేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, మనె ్నకుమార్ బాబు, ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, హౌసింగ్ ఎఈ సుంకిరెడ్డి, పిఆర్ఎఈ వెంకటయ్య, ఎంమ్మార్వో ఉమారాణి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిడుతూరు ఎత్తిపోతల పథకమా.. మల్లికార్జున రిజర్వాయరా..!

### - నాడు కాతా చెబితే పట్టించుకోలేదు.... నేడు నారా లోకేష్ చేశాడు
### - బైరెడ్డి చేసి చూపించాలనుకున్న తెరపైకి మల్లికార్జున రిజర్వాయర్

**మిడుతూరు, మే11, ప్రభాతవార్త ;** చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రస్తుతం టీడీపీ వ్యవహారం అలా ఉంది. ఎందుకంటే అల్లూరు గ్రామం వద్ద టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 1200 కి.మీ. పాదయాత్ర మైలురాయిలో మిడుతూరు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి సంకల్పిస్తూ శిలాఫలకం వేయడం జరిగింది. మిడుతూరుకి ఎత్తిపోతల పథకం సాధించి తీరుతామని రాజకీయ పార్టీ నాయకులందరూ హామీ ఇచ్చారు. అయితే దివంగత నేత జిల్లా మాజీ డీసీసీ చైర్మన్ కాతా అంకిరెడ్డి గతంలో హంద్రీనీవా వద్ద మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం అనే శిలాఫలకం వేసి శంకుస్థాపన చేద్దామని, దీంతో మండల రైతులు ప్రజలు హర్షిస్తారంటూ, నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి మండ్ర శివానందరెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా అప్పట్లో ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు టీడీపీ పార్టీ అధికారం కోల్పోయాక ప్రతిపక్ష స్థానంలోకి వచ్చాక ఈ విషయం గుర్తుకు వచ్చిందని, దీనిపై అవగాహన ఉన్నవారు చర్చించుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎత్తిపోతల పథకంపై ఒక శిలాఫలకం ఏర్పాటు చేద్దామని కాతా ఎంత చెప్పినా వినని పెద్దలు ఇప్పుడు మరోసారి అసెంబ్లీ ఎన్నికల ముందు శిలాఫలకం తెరపైకి వచ్చిది. ఇదిలా ఉండగా మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం సాధించి తీరుతామని పలు బహిరంగ సభలలో ఏపీ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హామీ ఇస్తూ ఆ పథకం మంజూరుకు తన పరిధిలో ప్రయత్నాలు చేస్తున్నారు. రాళ్లు, శిలాఫలకాలు ఎందుకు? అన్నా, ఏకంగా ఎత్తిపోతల పథకం మంజూరుతో ప్రజల్లోకి వెళ్దామంటున్న సిద్ధార్థకు మల్లికార్జున రిజర్వాయర్ తెరపైకి వచ్చింది. మిడుతూరు మండలంలో దాదాపు 15.7 టీఎంసీల సామర్థ్యంతో మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం ఏర్పాటు చేయనున్నట్లు ప్రచారం జరగడమే కాకుండా, ఈ రిజర్వాయర్ నుంచి ఐదు నియోజకవర్గాలకుమేలు కలుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీనిపై సిద్ధార్థ నిర్ణయం, స్పందన బయటపడలేదు. మరోవైపు మల్లికార్జున రిజర్వాయర్‌పై స్థానిక రైతుల్లో వ్యతిరేకత ఏర్పడి ధర్నాలు, ఉద్యమబాట ఆరంభమయ్యింది. మరి ప్రతిపక్ష టీడీపీ పార్టీ శిలాఫలకం ప్రకారం మిడుతూరుకి ఎత్తిపోతల పథకం రాబోతుందా.. లేక అధికార పార్టీ ప్రచారం చేస్తున్నట్లు మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం జరగనుందా...? ఇదంతా సామాన్యునికి అందుబాటులో లేని విషయం. ఎవరి ఎత్తులు వారివి. ఎవరి పై ఎత్తులు వారివి. చివరికి ఏది అమలు కానుందో వేచి చూడాలి.




## రైతులను మోసం చేస్తున్న పార్టీ వైఎస్సార్సీపీనే..!

### - అభివృద్ధి చేయడంలో విఫలమైన జగన్‌మోహన్‌రెడ్డి
### - సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి



**కౌతాళం, మే11, ప్రభాతవార్త ;** రైతులను మోసం చేస్తున్న పార్టీ వైఎస్సార్సీపీ అని.... అభివృద్ధి చేయడంలో పూర్తిగా జగన్‌మోహన్‌రెడ్డి విఫలమయ్యాడని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. కౌతాళం మండలంలోని కుబళనూరు, నదిచాగి, మెళిగనూరు గ్రామాల్లో టీడీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు చూపించి సెల్ఫీతో ఆయన ఛాలెంజ్ విసిరారు. కుంబళనూరు గ్రామంలో టీడీపీ అధికారంలోకి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు నీరు ఇస్తే ఇప్పుడు మోటార్ చెడిపోత పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులను మోసం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. వర్షాలకు తడిసి దెబ్బతిన్న వరిని ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పాలకుర్తి తిక్కారెడ్డి డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వంలో వేసిన రోడ్లు, ఎసెస్ తాగునీటి ట్యాంకులు సెల్ఫీ ద్వారా వైఎస్సార్సీపీ సవాల్ విసురుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నాలుగు సంవత్సరాల్లో అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు రాష్ట్ర కార్యదరి ్శఅడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, మైనార్టీ జిల్లా కార్యదర్శి అబ్దుల్‌రహమాన్, ఉరుకుంద సర్పంచ్ సురేంద్ర, భీమయ్య, శివప్పగౌడ్, నరసింహులు, సూగూరు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్.. పరేషాన్..!

(మొదటి పేజీ తరువాయి ) : గోడౌన్ అక్రమాలకు సంబంధించి స్టోర్ డీలర్లు చెబుతున్న వివరాలు ఇలా ఉన్నాయి డీలర్లకు వారి రేషన్ కార్డుల సంఖ్యను బట్టి ప్రభుత్వం నుంచి బియ్యం సరఫరా అవుతాయి. సదరు బియ్యాన్ని గోడౌన్ ద్వారా అందిస్తారు. కాగా గోడౌన్ నుంచి లారీలో బియ్యం తరలిస్తారు. లారీని వే బ్రిడ్జి కాటా లో తూకం వేసి ఆ మేరకు బియ్యం అందిస్తారు. సాధారణంగా వ్యాపారస్తులు లారీ బరువు లారీలో సరుకు బరువును మార్పిడి చేస్తూ రసీదులు పొందడం అందరికీ తెలిసినదే. అదే క్రమంలో ఇక్కడ కూడా కొంత వ్యత్యాసం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. 100 సంచులు.. 200 సంచులు... 300 సంచులు... ఇలా ఒక్కొక్క స్టోర్ డీలర్ కు వందల సంచుల బియ్యాన్ని అందిస్తారు. ఒక్కో సంచి నుంచి ఒక కేజీ తగ్గించిన 100 సంచులకు 100 కేజీల బియ్యం మాయమైనట్లే. ఇలా స్టోర్ డీలర్లు గోడౌన్ నుంచి వచ్చే బియ్యం తక్కువ తూకం వస్తున్నాయని బహిరంగంగా విమర్శిస్తున్నారు. సాధారణంగా ట్రాన్స్పోర్ట్ డామేజ్, స్టోరేజ్ డ్యామేజ్ తదితరాలతో బ్యాగుకు 100 గ్రాముల నుంచి 200 గ్రాములు బియ్యం తగ్గే అవకాశం ఉంటుంది, దానికి తోడు అధికారులు మరికొంత తూకం తగ్గిస్తే స్టోర్ డీలర్లు ప్రజలకు ఎలా పంపిణీ చేయాలి అని ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా ప్రతి ప్యాకెట్ 50 కేజీలు బరువు ఉంటుంది. దానితోపాటు సంచి బరువు 580 గ్రాములు ఉంటుంది అనే అంచనాతో 580 గ్రాములు బియ్యాన్ని అదనంగా నికర తూకం పేరుతో అందిస్తారు. చాలా పర్యాయాలు సంచి బరువుకు సమానంగా ఇచ్చే బియ్యం కూడా ఇవ్వడం లేదని... అంతేగాక 50 కేజీల బ్యాగులో కొన్ని కొన్ని సార్లు ఒక కేజీ నుంచి ఐదారు కేజీల వరకు తక్కువగా వస్తున్నాయని డీలర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బియ్యం తూకాల లోపాలు, సరఫరాల ఆలస్యము తదితర అంశాల గురించి గోడౌన్ ఇన్చార్జిని అడిగేందుకు వెళ్తే ఆమె డీలర్లకు కనీస మర్యాద ఇవ్వకుండా దురుసుగా సమాధానం ఇస్తుందని వాపోతున్నారు. కొన్ని పర్యాయాలు రేషన్



డీలర్లను గెట్ అవుట్ అంటూ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తుంది అంటున్నారు. మొత్తానికి తూకాలలో లోపాలు సరఫరాలో ఆలస్యము అధికారి దురుసు ప్రవర్తన తదితర అంశాలకు సంబంధించి డీలర్లు జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు జిల్లా పౌరసరఫరాల కార్యాలయం నుంచి కొందరు విచారణకు వచ్చారు. విచారణాధికారులకు విచారించడ ˇమంటే కొత్త అర్థం తెలిసినట్టుంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి ముందే బాధితులను పెట్టి ఇప్పుడు చెప్పండి... అధికారిపై మీ యొక్క ఫిర్యాదు ఏంటి అంటే అధికారికి భయపడి వారు సరిగా చెప్పలేకపోయారు. కనీసం చెప్పినంత వరకు వివరాలు రికార్డు చేసుకుని ఉన్నతాధికారులకు చూపించాల్సిన సదరు జిల్లా పౌరసరఫరాల కార్యాలయ అధికారి అక్కడికక్కడే పంచాయతీ చేశారు. ఏం జరిగింది అని ఫిర్యాదారులను... జరిగింది నిజమా అని ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిని ప్రశ్నించడం.. అధికారి కాదనడం.. సరే ఇకనుంచి జరగదులేండి సర్దుకుపోండి అని డీలర్లకు చెప్పడం జరిగింది. అది విచారణ లాగా లేదు... ఒక పంచాయతీ లాగ జరిగింది. ఇలాంటి విచారణలు ఎన్ని జరిగినా అవినీతికి పాల్పడే అధికారులకు ఏం మాత్రం భయం రాకపోగా మరింత రెచ్చిపోతారు. ఏది ఏమైనా సివిల్ సప్లైస్ గోడౌన్లలో బియ్యం తూకాలపై చాలా కాలంగా విమర్శలు ఉన్నాయి. అంతేగాక అక్కడ ఉన్న స్టాక్ విషయంలో కూడా విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం సరఫరాలో లోపాలు ఉన్నట్లు చాలా కాలంగా విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా స్టోర్ డీలర్లు మాత్రం తమ యొక్క విమర్శలను తమకున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇక హాస్టల్ కు సంబంధించి సరఫరా చేసే బియ్యం విషయంలో ఏం జరుగుతుంది అన్నది త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాగా అంతమంది స్టోర్ డీలర్లు సదరు అధికారి మాకు వద్దు అని స్వచ్ఛందంగా ఫిర్యాదు చేసినా కూడా జిల్లా సివిల్ సప్లై అధికారులు అదే ఇంచార్జిని కొనసాగించాలనుకోవడం లో ఉన్న ఆంతర్యం ఏమిటో తెలియడం లేదు. ఇలాంటి సంఘటనలు ఇకపై "జగనన్నకు చెబుదాం" అనే విభాగానికి చేరే అవకాశం ఉంది.

## పాఠాలు తొలగిస్తే చరిత్ర చెరిగిపోతుందా..



**ఆదోనిలీగల్, మే11, ప్రభాతవార్త ;** కేంద్ర పాలక బీజేపీ ప్రభుత్వం నూతన విద్యావిధానం అమలు పేరుతో విద్యా వ్యవస్థలో డార్విన్ సిద్ధాంతం, మొఘల్ చరిత్ర, గాంధీ, భగత్సింగ్ వంటి సమరయోధుల చరిత్ర అంశాలను తొలగిస్తూ కాషాయకరణ చర్యలకు పాల్పడడడం సరికాదని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. ఇందుకు నిరసిస్తూ ఏఐఎస్ఎఫ ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగళ్ల సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఆర్థిక అసమానతలు ధరలు పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు కర్ణాటక రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఈ దఫా బీజేపీని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వర్ధమాన జీవితానికి చరిత్ర అధ్యయనం అవసరం అని సుల్తాన్లు, మొగల్లు చరిత్ర లేకుండా ఆంగ్లేయుల చరిత్ర రాయడం కష్టమని, డార్విన్ సిద్ధాంతం తొలగించి పురాణాలు, జ్యోతిష్యం వంటివి చెబుతూ వక్రీకరించి బోధిస్తారా అని ప్రశ్నించారు. చదువుల తల్లిగా సావిత్రిభాయి పూలే కాదు, సరస్వతి దేవి అంటూ మనిషి బ్రహ్మ శరీరం నుంచి పుట్టాడు అని హిందూ పురాణాలు కాదు అదాము శరీరం నుంచి పక్కటి ఎముకల తీసి సృష్టి అని విద్యాబోధన చెప్పే స్థాయిలో దేశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యస్.షాబీర్బాషా, పట్టణ ఉపాధ్యక్షుడు మల్లికార్జున, నాయకులు వీరేష్, లక్ష్మీనారాయణ, మంజునాథ్, అభిమిత్ర, శివప్రసాద్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక మహిళ మృతి

**బేతంచెర్ల,మే11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామానికి చెందిన బీరవోలు లక్ష్మీదేవి(36)అనే మహిళ కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందిందని హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ గురువారం తెలిపారు. వివరాల మేరకు లక్ష్మీదేవి భర్త శంకర్ తరుచు సంసార విషయంలో గొడవలు పడుతూ జీవితం పై విరక్తి చెంది పెండరంగు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించగా కోలుకోలేక మృతి చెందిందని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## నేటి నుంచి శ్రీ గిడ్డాంజినేయ స్వామి జయంతి ఉత్సవ వేడుకలు

– 14న శ్రీ స్వామి రథోత్సవం

– ఉత్సవ వేడుకలకు హజరౌతున్న టీడీపీ నేత కోట్ల సూర్యప్రకాష్రెడ్డి

**కోడుమూరు, మే 11, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామంలో వెలసిన శ్రీ గిడ్డాంజినేయ స్వామి జయంతి వేడుకలు శుక్రవారం ఉదయం బహుళ అష్టమీలు, సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టుతున్నారు. శ్రీ స్వామి జయంతి ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలకు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్రెడ్డి హజరౌతున్నట్లు ఆలయ నిర్వహణ కర్తలు తెలియజేశారు. 13న ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, ఆకుపూజ, అలంకారం, సహస్రనామార్చన, మహా నివేదన, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ధర్మకర్తలు తెలిపారు. అలాగే 14న సాయంత్రం స్వామి వారి రథోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవ కార్యక్రమాలన్నీ కోట్ల సూర్య సారధ్యంలో జరుగుతున్నాయని ఆలయ ధర్మకర్తలు వివరించారు. ప్రతి ఏటా నిర్వమించే శ్రీస్వామి జయంతి వేడుకలను ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు.

## రైతులను మోసగించిన సీడ్ డీలర్ల లైసెన్స్లను రద్దు చేయాలి

– రాష్ట్ర వైకాపా కమిటి సభ్యులు సంధ్య విక్రమ్ కుమార్

**కోడుమూరు, మే 11, ప్రభాతవార్త :** పట్టణంలో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాల అమ్మకాలపై రైతులను మోసగించిన రాఘవేంద్ర, విశ్వజిత్ సీడ్స్ డీలర్ల లైసెన్స్లను రద్దు చేయాలని రాష్ట్ర వైకాపా కమిటి సభ్యులు సంధ్య విక్రమ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన పట్టణంలో జరిగిన ఒక వివాహవేడుకలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన విలేఖర్లుతో మాట్లాడారు. ఇక్కడ ఉన్న సీడ్ వ్యాపారులంతా మోసగించే ప్రయత్నాలకు దిగడం సమంజసం కాదన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలను పండించే రైతన్నను దగా చేయడం సహించరాదన్నారు. అందుకే ఈ విషయంపై తాను జిల్లా కలెక్టర్ , జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతున్నట్లు చెప్పారు. ప్రతి ఏటా రైతులు సాగు చేసిన పంటలకు పకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఆశించిన దిగుబడులు సాధించ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాదైన పంటలను పండించి రుణ విముక్తులు కావాలని గంపెడు ఆశలతో త్వరలో ప్రారంభమైయ్యే ఖరీఫ్ సీజన్కు సమాయత్తమయ్యారన్నారు. అయితే కోడుమూరులో ఉన్న సీడ్స్ డీలర్లు రైతుల అవసరాలను ఆసరాగ చేసుకున్న వారు మార్కెట్లో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాల అమ్మకాలకు షరతులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలతో మరో రకం విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని షరతులు పెట్టి సొమ్ము చేసుకునే ప్రయత్నాలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తుంటే కోడుమూరులో ఉన్న సీడ్స్ డీలర్లు రైతులను మోసగించే ప్రయాత్నాలకు దిగడం సరైంది కాదన్నారు. ఇలాంటి విషయాలపై ప్రభుత్వ పరంగా చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. కోడుమూరులో రైతులను షరతులతో విత్తన అమ్మకాలకు పాల్పడుతున్న సీడ్ డీలర్స్పై చర్యలు తీసుకునేందుకు తాను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతున్నట్లు చెప్పారు.

## అగ్నికి ఆహుతైన అరటితోట

**బేతంచెర్ల,మే11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోరుమానుకొండ స్టేజి వద్ద ఉన్న అరటితోట అగ్నికి ఆహుతైంది. గ్రామానికి చెందిన మురళీ అనే రైతు అరటిని సాగు చేశాడు. అయితే ప్రమాదవశాత్తో లేక మండుటెండల కారణంగానో, మారే రూపంలోను అరటితోటకు నిప్పంటుకుంది. దీంతో మంటలు చెలరేగి తోటంతా దగ్ధమైంది. ఈ కారణంగా రైతుకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిసింది.

## సంక్షేమం,అబివృద్ధి రెండు సమ పాలల్లో చేశాం

: రూ 86.80లక్షలతో అబివృద్ధి పనులకు ప్రారంబోత్సవము




**గుల్లదుర్తి(కోవెలకుంట్ల)మే 11,ప్రభాతవార్త :** నాడు పాదయాత్రలో మా నాయుకుడు వైయస్ జగన్మోహన్రెడ్డి ఏదైతే చెప్పాడో వాటిని చేసి చూపిస్తు సంక్షేమం అబివృద్ధిని రెండింటిని సమపాలల్లో చేసి చూపిస్తున్నామని యంయల్ఎ కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారము కోవెలకుంట్ల మండలంలోని గుల్లదుర్తి గ్రామంలో రూ 86.80లక్షల రూపాయలతో నిర్మించి రైతు భరోసా కేంద్రము సిసి రోడ్డుకులాగే సచివాలయములను ప్రారంబించారు. ఈసందర్భముగా గ్రామంలో అయనకు అడగు అడుగనా ప్రజలు నిరాజనము పలికారు. ముందుగా 21.80లక్షలతో నిరి ్మంచి సచివాయంనుఅలాగే రూ 20లక్షలతో నిర్మించిన రైగుభరోసాఇ కేంద్రము, అనంతరము 10లక్షలతో నిర్మించిన సిసిరోడ్డులను అయన లాంచనంగా ప్రారంబించారు. అనంతరము అయన మాట్లాడుతూ మా నాయుడు చెప్పి వాటిని కట్టు బడి ఉండే సమస్వతము ఉన్న వ్యకిత అ వంశములో ఏదైతే చెబుతారో దానిని చేసి చూపిస్తారని చెప్పారు. పాదయాత్రో చెప్పిన వాటిని నేటి వరకు 95శాతము చేసి చూపించాలమని చెప్పారు. నాడు నవరత్నాలు అందిస్తామని చెప్పాము వాటిని ప్రజలకు అందించామని చెప్పని వాటిని కూడా ప్రజల ఖాతాల్లో జమ చేసి వారి ఇంటికి పెద్దకొడుకుగా నిలిచారని చెప్పారు. అందుకే జగనన్న మీరు మా భవిషత్తు అంటు జనము హర్శద్వాన్యాలు పలుకుతున్నారని చెప్పారు. అయితే ప్రతిపక్షాలు ఎన్నో కళులు కంటున్నాయి వచే్చది మా ప్రభుత్వం వారికి కళ కళగనే నిలిచి పోతుందని చెప్పారు. మీరందరి దీవెలతో తిరిగి మన నాయకుడు జగన్ ముఖ్యమంత్రి పీఠాన్ని అదిరోహిస్తాడని చెప్పారు. ఈకార్య క్రమంలో ఐడిసి చైర్మన్ కర్రా గిరిజ కర్రహర్శవర్దనరెడ్డి జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి యంపిడిఓ మహ్మద్దౌలాలు సిబ్బంది పాల్గొన్నారు.

## అనందోత్సవాల మద్య వసంతోత్సవము -ముగిసిన ఉత్సవాలు



**కోవెలకుంట్ల, మే 11, ప్రభాతవార్త :** రేనాటి గడ్డలో వెలసిన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు గత నెల 30వ తేది నుండి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగానిర్వహిస్తున్నారు అందులో బాగంగా స్వామినిత్యము వివిద రూపాల్లో భక్తులకు దర్శనము ఇచ్చారు. చివరి రోజు గురువారము పాండురంగ స్వామి పురవీదుల గుండ తిరుగతు వసంతోత్సవము జరుపుకుని దేవాలయం ఎదురుగా ఉన్న కోనేటిలో చక్ర స్నానము చేయించారు. అనంతరము విగ్రహాలను యదాస్థానము ఉంచడము ఉత్సవాలు ముగిసినట్లు అయింది.

## వృషభరాజుల పోటీలో మొదటి,రెండ స్థానాలు సుబ్రమణ్యేశ్వకొత్తూరు గ్రామానికే

**కోవెలకుంట్ల, మే 11,ప్రభాతవార్త :** పాండు రంగ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భముగా నిర్వహించిన వృషభరాజుల్లో మొదటి రెండు స్థానాలు కూడా పాణ్యం మండలంలో సుబ్రమనేశ్వ కొత్తూరు గ్రామానికి చెందిన సుబ్రమన్యేశ్వరరెడ్డికి చెందిన ఎడ్ల జతలు విజయం సాదించాయి. 2ఈ పోటీల్లో అరు జతలు పాల్గొన్న మొదటి జత కోత్తూరు గ్రామానికి చెందిన సుబ్రమన్యేశ్వరరెడ్డి ఎడ్లు 4200అడుగు లాగిమొదటి బహుయతి రూ 50000గెలుచుకున్నాయి. అలాగే రెండవ స్థానములో అయనకు చెందిన ఎడ్లు నిలువగా ఇవి 3754.9 అడుగు లాగాయి వీటికి రూ 40000 బహుమతిని అందించారు. అలాఏగ మూడవ బహుమతి ని బాపట్ల జిల్లా వేటపాలెంకు చెందిన శివకృష్ణా చైదరి ఎడ్లు 3715అడగులులాగాయి. నాల్గవ విజేత కడపకు చెందగా ఐదవ బహుమతి బనగానపల్లె మండల పాతపాడుకు చెందిన చంద్రశేఖరరెడ్డి ఎండ్లు సాదించాయి. అరవ బహుమతిని సంజామల మండలంలోని కానాల గ్రామానికి చెందిన ఎండ్లు సాదించాయి.

## విజ్ఞానం వైపు మళ్లించేందుకే వేసవి శిబిరం..

**కోసిగి, మే 11, ప్రభాతవార్త :** విద్యార్థులను విజ్ఞానం వైపు మళ్లించేందుకే వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కోసిగి గ్రంధాలయ అధికారి దుల్లయ్య, అన్నారు.. ఈ నెల 8వ తేది నుండి ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం కోసిగి గ్రంధాలయంలో విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ సందర్భంగా లైబ్రేరియన్ దుల్లయ్య మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలు, నేర్పించడం జరుగుతుందన్నారు.. ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేసవి శిబిరంలో విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే దిశగా కార్యక్రమాలను చేపట్టడం జరగుతుందన్నారు..ముఖ్యంగా ఈ శిబిరంలో పుస్తక పఠనం, కథలు వినుట, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న అముద్రత కథలు చెప్పడం, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్స్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. కావున విద్యార్థులందరూ ఈ వేసవి శిబిరాలకు హాజరై సృజనాత్మకతను పెంపొందించుకునే విధంగా ఉపాధ్యాయుఉ, తల్లిండ్రులు విద్యార్థులను ప్రోత్సాహించాలని కోరారు..




## అడ్మిషన్లు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



**ఆదోని రూరల్,మే 11,ప్రబాతవార్త :** జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైమే డిగ్రీ కళాశాలలు అనుమతి లేకున్నా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని అట్టి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధణాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. గురువారం డిఎస్ఎఫ్ ఆద్వర్యం లో ఆర్జెడి ప్రతాప్కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు స్పందించిన ఆర్జెడి ప్రతాప్ మాట్లాడుతూ అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వినోద్, విక్రమ్, హరి, రామకృష్ణ తదితరులున్నారు.

## వెల్దుర్తి 3వ సచివాలయం ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి,మే11,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని 3వ సచివాలయాన్ని గురువారం మ ండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. హౌసింగ్పై ఆయన రివ్యూ చేశారు. సమస్యలపై ఆయన అధికారులతో ఆరా తీశారు. అనంతరం ఎంపిడిఓ శ్రీనివాసరావుతో కలిసి ఆయన సచివాలయానికి వెళ్లి అక్కడ సిబ్బందితో మాట్లాడారు. సచివాలయం సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం తప్పనిసరిగా స్పందన కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కలి ్పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓఆర్డీ నరసింహులు, ఎంఇఓ ఇందిర, హౌసింగ్ ఇంచార్జ్ ఏఇ అరవింద్, ఇంజనీర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దారిలో కిక్కిరిసిన వాహనాలు.. అంబులెన్సుకు అవస్థలు..



**కోసిగి, మే 11, ప్రభాతవార్త :** ఈ కనిపిస్తున్న వాహనాలు ఎక్కడో పార్కింగ్ ప్రాంతంలో నిలిపిన వాహనాలు కాదు.. నిత్యం రోగులతో, గర్భిణీలు వెళ్లే ఆసుపత్రి రహదారి.. ఈ దారిలో ప్రభుత్వ ఆసుపత్రి, అలాగే పోలీసుస్టేషన్, జెడ్పి పాఠశాలలకు వెళ్లే ప్రధాన రహదారి.. అయితే ఈ ప్రాంతంలో రిజిస్టర్ కార్యాలయం ఉండడంతో పాటు డాక్యుమెంట్ రైటర్లు ఉంటున్న దుకాణాల ముందు నిలిపిన వాహనాలు.. ఇలా వాహనాలను నిలపడంతో ఆసుపత్రికి వెళ్లే అంబులెన్సు అవస్థలు పడాల్సి వస్తోంది.. పలుమార్లు ఈ విషయాన్ని డాక్యుమెంట్ రైటర్లకు చెపి ్పనా వారు ఈ విషయాన్ని పెడచెవిన పెడుతూ తమ వ్యాపారాన్ని మాత్రం చూసుకుంటున్నారు.. కనీసం దారికి అడ్డంగా నిలిపిన వాహనాలను చూస్తూ కూడా పోలీసులు పట్టించుకోకపోవడం విశేషం.. అయితే ఆసుపత్రికి వెళ్లే రోగులు మాత్రం వాహనాల అడ్డంతో పలు ఇబ్బందులు పడుతున్నారు.. ఏది ఏమైన డాక్యుమెంట్ రైటర్ కోసం వచ్చే వారి వాహనాలను దారికి అడ్డంగా నిలుపకుండా పోలీసులు చర్యలు తీసుకోవాల్సి ఉంది..

## 180లీటర్ల నాటుసారా స్వాధీనం



**అవుకు, మే11, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని వేములపాడు గ్రామ పరిసర ప్రాంతాల్లో 180లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు బనగానపల్లె సెబ్ సీఐ సుభాషిణి గురువారం తెలియజేశారు. సీఐ తెలిపిన వివరాల మేరకు అవుకు మండలంలోని వేములపాడుకు దగ్గర్లో గల సోలార్ ప్లాంట్ వద్ద ద్విచక్రవాహనం పై తరలిస్తున్న 180లీటర్ల నాటుసారాను పట్టుకోవడం జరిగిందన్నారు. అలాగే నాటుసారా తరలిస్తున్న రాళ్లకొత్తూరు గ్రామానికి చెందిన అమర్నాయక్ను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నాటుసారా గడ్డమేకలపల్లె గ్రామానికి చెందిన పెద్దన్న అలియాస్ సోమన్న నాయక్లకు చెందిందని తెలియజేశారు. తదుపరి వీరిద్దరి పై కేసు నమోదుచేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించడమైందని ఆమె తెలియజేశారు. ఈ విధంగా పెద్దమొత్తంలో నాటుసారా తయారుచేసి తరలించేవారి పై పీడీ యాక్ట్ నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సెబ్ సీఐ సుభాషిణి తెలియజేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్,మే11,ప్రభాతవార్త:** క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృఢత్వం లభిస్తుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో పట్టణానికి చెందిన వాలీబాల్ ప్లేయర్స్ కు రూ.10వేలు విలువచేసే క్రీడా దుస్తులను బీసీ రాజారెడ్డి వారికి ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ సే ్నహభావంతో ఉండాలన్నారు. ఓటమి చెందితే కుంగిపోకుండా రెట్టింపు ఉత్సాహంతో మరోసారి పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని ఓటమి అనేది గెలుపుకు నాంది అన్నారు. యువత జీవితాల్లో క్రీడలు ఒక భాగం కావాలని వారు క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలకు చెందిన క్రీడాకారులు ఒలంపిక్స్ ఎన్నో బంగారు పతకాలు సాధిస్తున్నారని అయితే భారతదేశం క్రీడల్లో చాలా వెనుకబడి ఉందన్నారు. ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేకే క్రీడాకారులు ఆయా క్రీడల్లో రాణించలేక వెనుకబడిపోతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రోత్సహించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరు క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి రోజు యోగా, వ్యాయామం అలవాటు చేసుకోవడం ఎంతైనా అవసరమని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నుశి విష్ణువర్ధన్రెడ్డి, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాయలసీమ వలస కార్మికుల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పిలుపు



**కౌతాళం, మే11, ప్రభాతవార్త ;** ఈనెల 23, 24వ తేదీల్లో జరిగే రాయలసీమ వలస కార్మికుల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆర్సీసీ నాయకులు పిలుపునిచ్చారు. కౌతాళంలో ఈనెల 23, 24 తేదీన జరిగే రాలయసీమ వలస కార్మికుల చైతన్య యాత్రకు సంబంధించి గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌతాళం మండల మాజీ సర్పంచ్ అవతారం మాట్లాడుతూ రాయలసీమ అంటేనే కరువు, వలసలకు నిలయమన్నారు. ఇక్కడ ఉపాధి కల్పించి ప్రతి గ్రామానికి సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆర్సీసీ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ రాయలసీమకు ప్రత్యేక పారిశ్రామిక పాలసీ ప్రకటించి, నూతన పరిశ్రమలను స్థాపించి, ఉపాధి అవకాశలు మెరుగుపరిచి కరువు వలసలను నివారించాలన్నారు. 30 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమాలలో రాజీలేని పోరాటాలు, కార్మికుల నాయకత్వ సమసమాజ స్థాపన కోసం వర్గ పోరుబాటను ఎంచుకున్న ఏఐఎఫ్టీయూ రాయలసీమ అభివృద్ధి కోసం, రాయలసీమలో ఉన్నత వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, వాటిలో పనిచేస్తున్న కార్మికులు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతున్నా కూలీల కోసం ఈనెల 23, 24 తేదీల్లో రాలయసీ వలస కార్మికుల చైతన్య యాత్రను ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు మరియు రైతులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్సీసీ రాష్ట్ర నాయకులు రవివర్మ, శీను, అనిల్, బసవ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాపురం హెల్త్‌క్లినిక్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ



**నంద్యాల హాస్పటల్, మే 11, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా చాపిరేవుల ప్రాధమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని పాండురంగాపురం విలేజ్ హెల్త్ క్లినిక్‌ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా.ఆర్ వెంకటరమణ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. క్లినిక్‌లో రోగులకు అందుతున్న సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషిచేయాలని ఆయన అదేశించారు. గర్భిణిలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే గుర్తించి 108 వాహనం ద్వారా ఉన్నత ఆసుపత్రులకు తరలించాలని సిబ్బందిని అదేశించారు. వ్యాధినిరోధక టీకాలను చిన్న పిల్లలకు నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం వందశాతం పూర్తిచేయాలని వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కేసులను క్రమం తప్పకుండా అనుసరించాలని లేనియెడల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మాతశిశు సంరక్షణ సేవలు హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లోను, సిఎస్ఎస్ఎం పోర్టల్ నందు అప్‌గ్రేడ్ చేయాలని డిఎంహెచ్‌ఓ అదేశించారు. ప్రతిశు క్రవారం డ్రై డే నిర్వహించి ఎన్‌సిడి-సిడి సర్వేను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. క్షయవ్యాధితో బాధపడే రోగులను క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు అందించాలని ఆయన అదేశించారు.

## లోకేష్ పాదయాత్రకు దళితులు పెద్దఎత్తున తరలిరండి

**నంద్యాల టెక్కె, మే 11, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో నారా లోకేష్ చేపట్టిన యువగళం



పాదయాత్రలో దళితులంరు ఏకమై పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికెర కైలాష్ గురువారం పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వంలో ఎస్సీలకు చెందాల్సిన రూ.28,147 కోట్లను ఇతర పథకాలకు మళ్లించి దళితులకు ద్రోహం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని మండిపడ్డారు. ఎస్సీలకు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలను రద్దుచేయడమే కాక ప్రశ్నించిన దళితులపై దాడులకు పాల్పడి కేసులు నమోదు చేస్తున్నారని అరోపించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ సంక్షేమపథకాలన్నింటిని పునరుద్దరిస్తామని లోకేష్ హామి ఇచ్చారని ఆయన తెలిపారు. పేద దళిత విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం స్టడి సర్కిల్‌ను, విదేశీ విద్య పథకాలను అమలుచేస్తామన్నారు. దళితులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించడమే కాకుండా వారిపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహారించుకుంటామని పాదయాత్రలో లోకేష్ భరోసా ఇచ్చారని రాబోయే ఎన్నికల్లో దళితులంతా ఏకమై జగన్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్దిచెప్పి తెదేపా అధికారానికి తోడ్పాటు అందించాలని మద్దికెర కైలాష్ పేర్కొన్నారు.

## రాంగ్‌రూట్ ప్రయాణం హానికరం-ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి

**వెల్దుర్తి,మే11,ప్రభాతవార్త :** రాంగ్‌రూట్ ప్రయాణం హానికరమని వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.స్థానిక జాతీయరహదారిలో లద్దగిరి క్రాస్‌రోడ్ వద్ద గురువారం ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు.రికార్డులు లేని పలువాహనాలపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్బంగా ఎస్సై వాహనదారులతో మాట్లాడుతూ ద్విచక్రవాహనంలో ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదన్నారు.ట్రాఫిక్ నియమాలు ప్రతిఒక్కరు పాటించాలన్నారు.మోటర్‌బైక్‌లపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలన్నారు.వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు.కారులో ప్రయాణించే వారు సీటుబెల్టు పెట్టుకోవాలన్నారు.వాహనదారులు వాహనాలకు సంబంధించిన అర్‌సి,పొల్యూషన్,ఇనూ స్రెన్స్ పత్రాలతో పాటు లైసెన్స్‌తమ దగ్గర పెట్టుకోవాలన్నారు.

## మల్యాల మనోహరరావు వెలుగు రవ్వలు పుస్తకావిష్కరణ



**ఆదోని,మే 11,ప్రబాతవార్త :** సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆద్వర్యంలో మల్యాల మనోహర్ రావు కవితా సంపుటి ఆవిష్కరణ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నల్సార్ న్యాయశాస్త్ర విశ్వ విద్యాలయ వైస్ చాన్సలర్ పెండ్యాల శ్రీ కృష్ణ దేవరావు ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయస్థానాలు,కవులు,రచయితలు,ప్రశ్నించే గొంతుకల పాత్ర ఎంతో ఉందన్నారు. మల్యాల మనోహర్ రావు వ్రాసిన కవితా సంపుటిలోని దాదాపు అన్ని కవితలు సమాజహితాన్ని కాంక్షించే రీతిలో ఉన్నాయన్నారు. కవి మల్యాల మనోహర్‌రావు సామాజిక రుగ్మతలపైననే కాక మానవీయ విలువలపై,అధికార దుర్వినియోగంపై,మానవ హక్కుల ఉల్లంఘనపై తన అభిప్రాయాలను సూటిగా,నిక్కచ్చిగా కవితా రూపంలో వ్యక్త పరిచారన్నారు. మన రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వాన్ని సమ సమాజాన్ని పరిరక్షించే ప్రాథమిక హక్కుల ఉల్లంఘనను బడుగు,బలహీన వర్గాల అణచివేతను నిరసిస్తూ కవులు,రచయితలు తమ రచనలు చేయాలని అన్నారు. అలాగే ఆత్మీయ అతిథిగా పాల్గొన్న బన్నా అయిలయ్య మల్యాల మనోహర్‌రావు 'వెలుగు రవ్వలు' ప్రజాస్వామ్య కవిత్వం అని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో బలోపేతం కావడానికి ప్రతి వ్యక్తి ప్రాథమికంగా అనుసరించాల్సిన అంశాలను మనోహర్‌రావు కవితలలో ప్రతిబించాయని అన్నారు. ప్రముఖ కవి,సినీ టీవీ రచయిత కాంచనపల్లి రాజేంద్ర రాజు మాట్లాడూ మల్లెల పరిమళం మా మనోహర పరిచయం మన అనుకున్న వారిని మనసులో పెట్టుకుని ప్రకటించడం తెలియని ఆత్మీయుడు,ఆత్మీయత అందించే ప్రేమికుడు,హక్కులున్నా అనుభవించని మొహమాటస్థుడు,చిరునవ్వు చిందించినా..అలవోకగా పలకరించినా..నిలువెల్లా పులకించిపోయే పసి పిల్లాడు, సొంతమైనది కూడా ఆసాంతం స్వీకరించని అమాయకుడు అతిరథ మహారథులైన అధికారులు పక్కనే ఉన్నా అతి సామాన్యుడిలా ప్రవర్తించే నిరాడంబరుడు,అంతరించిపోతున్న అతిమంచి మనుషుల్లో అగ్రజుడు,నిజమైన కవి మనసున్న మనిషి నా మనసులో మనసైనవాడు మా మల్యాల మనోహరుడు అని కవి మల్యాల మనోహరరావును కవిత్వీకరించారు. ఈ కార్యక్రమానికి సాహితీవేతత గన్నమరాజు గిరిజ,మనోహర్‌బాబు అధ్యక్షత వహించగా మెట్లు మురళీధర్ పుస్తక పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల రామశాస్త్రి,ఘంటా రామరెడ్డి,ప్రముఖ కవులు పొట్లపల్లి శ్రీనివాసరావు, కాంచనపల్లి రాజేందర్‌రాజు,అన్వర్,కెవియన్ రాజు,హాసన్,రాజా రామ్మోహన్‌రాయ్‌లు కవి మల్యాల మనోహర్‌రావును అభినందించారు. కవి ఈ కవితా సంపుటిని తన ధర్మపత్ని మల్యాల మాధవికి పుట్టినరోజు కానుకగా అంకితమిస్తూ నా ఖానా..ఖజానా..నజరానా..నువ్వే అంటూ చదివిన కవిత ఆకట్టుకుంది.

## ముచ్చుమర్రిలో ఉపాధిపనులను పరిశీలించిన ఎంపిడిఓ

**పగిడ్యాల, మే 11,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో జాతీయ ఉపాధిహామీపథకం కింద చేపట్టిన ఉపాధిపనులను గురువారం ఎంపిడిఓ బివి.రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పనికిరానివారకి అటెండెన్స్‌వేయకుండా జాగ్రత్తగా మస్టర్‌ను వేయాలన్నారు. 18యేళ్లనుండి 70యేళ్లవరకు వయస్సుగలవారు అందరు ప్రధానమంత్రి సురక్షితభీమా యోజన క్రింద రూ. 20లు చెల్లించి భీమా ప్రతి ఒక్కరు చేసుకోవాలనా న్నరు. ఈ భీమా ద్వారా ప్రమాదవశాస్తు మరణిస్తే రూ. 2లక్షలు అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్షభీమా వర్తింస్తుందనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపిడిఓ బివి.రమణ అన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఓ మద్దిలేటి, టిఏ,ఎఫ్‌లు పాల్గొన్నారు.



## టిడిపి పార్టీ మహానాడు 2023 కమిటీల నియామకం

**నంద్యాల విద్య, మే 11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు మహానాడు కమిటీలను నిర్ణయిస్తు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు అదేశాలు జారీచేశారు. ఈమేరకు కమిటీ నియామకాల్లో పశ్చిమ రాయలసీమ ఎమెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి స్థానం కల్పించడం విశేషం. ఆహ్వాన కమిటీ, తీర్మానాల కమిటీ, వసతి ఏర్పాట్ల కమిటీ, సభ నిర్వాహణ కమిటీ, బోజనాల ఏర్పాట్ల కమిటీ, పత్రికా మీడియా, సోషల్ మీడియా సంబంధాల కమిటీ, ఆర్థిక వనరుల కమిటీ, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ, పోటో ప్రదర్శన కమిటీ, ప్రతినిధుల నమోదు కమిటీ, సభా ప్రాంగణ పర్యవేక్షణ కమిటీ, నగర అలంకరణ కమిటీ, రవాణా వాహణ పార్కింగ్ కమిటీ, రక్తదానం, మెడికల్‌క్యాంపు కమిటీ, వాలంటీర్లనిర్వాహణ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈకమిటీల్లో ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, యువకార్యకర్తలు, తెలంగాణ సభ్యులతో పాటు పలువురు కమిటీల్లో నియామకాలు జరిగాయి. ఏవరికి కేటాయించి పనులను టిడిపి పార్టీ అభివృద్ధి కోసం కృషిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించండి



**నంద్యాల, మే 11, ప్రభాతవార్త:** సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికల్లో రక్తహీనత వున్నవారిని గుర్తించి వారిలో హిమోగ్లోబిన్ శాతాన్నిపెంచేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ డా.కెఎస్ జవహార్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. గురువారం వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి నాడు నేడు జగనన్న విద్యాకానుక, స్పందన అర్జీల పరిష్కారం, గ్రామవార్డు సచివాలయాలు, తదితర అంశాలపై విసి నిర్వహించారు. కలెక్టరు చాంబర్ నుంచి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, జేసి టి నిశాంతి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. జూమ్ విడియోకాన్ఫరెన్స్‌లో జవహార్‌రెడ్డి మాట్లాడిన అనంతరం కలెక్టరు మాట్లాడుతూ నాడు నేడు కింద జిల్లాలో ఇంకా ప్రారంభం కానీ 7 అంగన్‌వాడీ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అధికారులను అదేశించారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత అడ్మిషన్ల భర్తీ నిమిత్తం పాఠశాల విద్యాశాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. ప్రతిపాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్ తదితర ప్రాథమిక మౌలిక వసతులు విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే పూర్తికావాలని అదేశించారు. పాఠశాల తెరిచిన వెంటనే జగనన్న విద్యాకానుక కిట్లను ప్రణాళిక బద్దంగా విద్యార్థులకు అందజేయాలన్నారు. నాడు నేడు పనులు వేగవంతం చేయాలని సూచించారు.జిల్లాలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో ప్రధానంగా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని ఆయన కోరారు.

## మే 13న మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొండి : జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**నంద్యాల క్రైం, మే 11, ప్రభాతవార్త:** మే 13న జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే ప్రధాన ఉద్దేశ్యం లోక్ అదాలత్ అన్నారు. గురువారం ఎస్పీకార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. చిన్న చిన్న కారణాలు, తగాదాలతో కేసులు నమోదు అయ్యాయని సమయాన్ని వృదాకాకుండా చూసేందుకు సత్వర న్యాయం కొరకు మెగా లోక్ అదాలత్ అన్నారు. ఎలాంటి ఖర్చులేకుండా కక్షిదారులకు న్యాయం అందించే లక్ష్యమేనన్నారు. రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి ఇది మంచి మార్గం అన్నారు. కేసులు ట్రైల్ రావాలంటే ఎన్నోసంవత్సరాలు పడుతుందన్నారు. చిన్న చిన్న కేసులు పేరుకుపోయి పరిష్కారం కాకుండా కోర్టుకు భారంగా ఉన్నాయన్నారు. కేసులు పరిష్కారం అయితే కోర్టుకు పనిభారం తగ్గుతుందన్నారు. కూలిపనులకు వెళ్లె వారు కూడ కోర్టువాయిదాలకు తిరిగి తిరిగి డబ్బులు సమయాన్ని వృదాచేసుకుంటున్నారన్నారు. విలువైన సమయంతో పాటు డబ్బును కోల్పోతున్నారన్నారు. ఎంత పెద్ద సమస్య అయినా కూర్చోని మాట్లాడుకుంటే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీ మార్గంలోనే పరిష్కారం అయ్యే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది కృషిచేయాలన్నారు.

## రాహుకేత ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేయనున్న ఎమ్మెల్యే

**మహానంది, మే 11, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో రాహుకేత విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి శుక్రవారం రానున్నారు. గత రెండు రోజులుగా రాహుకేత విగ్రహాప్రతిష్ట మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని అర్చక బృందం అధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, దాతలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.గిరిజనులకు గోవుల పంపిణి: మహానంది క్షేత్రంలో గోశాల యందు ఉన్న గోవులను గిరిజనులకు ఉచితంగా పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పంపిణి చేయనున్నారు. సుమారు 14 జతల గోవులను గిరిజనులకు ఉచితంగా అందజేయనున్నారు. ఐటిడిఏ అధికారుల సమక్షంలో మరియు ఎమ్మెల్యే అధ్వర్యంలో గిరిజనులకు గోవులను పంపిణి చేయనున్నారు. వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే: మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఓ వివాహానికి హాజరయిన ఎమ్మెల్యే నూతన వధువరులను అశీర్వదించారు.

## విద్యాశాఖను నాన్ వెకేషన్ డిపార్టుమెంటుగా పరిగణించండి



**కర్నూలు విద్య, మే 11, ప్రభాతవార్త:** వెకేషన్ డిపార్టుమెంటు అయిన విద్యాశాఖలో ఉపాధ్యాయులచే వేసవి సెలవుల్లో పనిచేయించుకొనుటను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హెచ్ హృదయరాజు, కర్నూలు జిల్లా ప్యాప్టో చైర్మన్ ఎస్ గోకారి, సెక్రెటరీ జనరల్ తిమ్మన్నలు కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఓను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు ఎస్‌సిఈఆర్‌టి నిర్ధేశించిన బాధ్యతలకు సంబంధించిన గానీ వి లవ్ రీడింగ్ కార్యక్రమాలకు సంబంధించిన గానీ పదవతరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించుటకు సంబంధించిన గాని విద్యాశాఖ కమిషనరు నుండి డిఇఓల నుండి ప్రధానోపాధ్యాయుల ద్వారా ఉపాధ్యాయులకు ఎటువంటి రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వకుండా మౌఖిక అదేశాలతోనే ఈకార్యక్రమాలకు సంబంధించిన మొత్తం వేసవి సెలవుల్లో పనిచేయించుకుంటున్నారని ఈవిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.అవసరమైతే మిగిలిన డిపార్టుమెంటుల మాదిరిగానే విద్యాశాఖను కూడ నాన్ వెకేషన్ డిపార్టుమెంటుగా పరిగణించి ఉపాధ్యాయులచే అన్ని రకాల కార్య క్రమాలు నిర్వహించుకొని సంపాదిత సెలవులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్ధన్, ఎపిటిఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు మరియానందం, ఎస్సీ, ఎస్టీ నుంచి సతీష్‌కుమార్, ఎపిటిఎఫ్ 257 నుంచి యోగీఈశ్వర్, బిటిఏ నుండి సుధాకర్, ఎస్టీయు నుండి నాగరాజు, శ్రీదర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు

**నంద్యాల టెక్కె, మే 11, ప్రభాతవార్త:** శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14న నంద్యాల పట్టణం బస్టాండ్ సమీపంలోని శ్రీ ఆంజనేయ కోదండరామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఈఓ టి రామాంజనేయశర్మ తెలిపారు. 14వ తేది ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారికి భక్తులతో క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం ఉంటుందని ఉదయం 11 గంటలకు మహామంగళహారతి, మహానైవేద్యం, తీర్థ ప్రసాద వినియోగం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరపబడునని ఆయన తెలిపారు. స్వామివార్లకు దాతలచే ప్రత్యేక పూల అలంకరణ సేవ జరుపుబడునని అలాగే దేవస్థానం మాజీ చైర్మన్ చెన్నా వెంకటేశ్వర్లు అధ్వర్యంలో సాయంత్రం 5 గంటలకు స్వామివారికి ప్రత్యేక అలంకరణతో గ్రామోత్సవం, నిర్వహించబడుతుందని కావున భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకాగలరని ఈఓ రామాంజనేయశర్మ తెలిపారు.

## వైకాపా ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన అవినీతి

**పత్తికొండ,మే 11,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ హయాంలో అవినీతి పేరుకుపోయిందని బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఈడిగ రంగాగౌడ్ అన్నారు. వైకాపా ప్రభుత్వ అవినీతి అక్రమాలపై బిజెపి నాయకులు ప్రజలతో కలిసి అభియోగ పత్రాలను డివిజినల్ పోలీసు అధికారికి అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో వైకాపా నాయకులు ఇసుక దందాకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇసుక లభ్యం కాకుండ పోతుందన్నారు. అక్రమ మద్యం అక్రమ మైనింగులకు పాల్పడుతూ చివరికి దేవాలయ భూములను సైతం తమ గుప్పిట్లో పెట్టుకుని రియల్ దందాలకు దిగుతున్నారన్నారు. ఇవే కాక మరికొన్ని కూడా ఉండడంతో ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని అభియోగ పత్రాలను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్‌కి బాత్ ఇంచార్జ మల్లికార్జున,నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ రాయుళ్లు అరెస్టు

**దేవనకొండ,మే 11,ప్రబాతవార్త :** క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న 6మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు దేవనకొండ ఎస్ఐ భూపాలుడు గురువారం విలేకర్లకు తెలిపారు. దేవనకొండ గ్రామంలో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి దగ్గర నుండి ఆరు మొబైల్స్ మరియు రూ.33,450లు సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ ఆడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఏడిఏ



**నందికొట్కూరు,మే 11,ప్ర భాత వార్త:** పట్టణంలోని విత్తనాల దుకాణాలను నం ద్యాల ఏడిఏ రాజశేఖర్ గు రువారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంధ ర్భంగా ఆయన మాట్లాడు తు డీలర్లు తమ దుకాణా లలో రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చే యాలని అలాగే విత్తనాలు కొన్న ప్రతి రైతుకు బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలని అలా చేయని పక్షంలో చర్యలు తీసుకొంటామని ఆన తెలిపారు. డీలర్లు కంపెనీల నుండి తెప్పించుకున్న విత్తనాల స్టాకు వివరాలు వెంటనే స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయానికి రిపోర్టును తప్పక పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి బి.శ్రావణి పాల్గొన్నారు.

**సబ్సిడితో విత్తనాలు పంపిణి :** నందికొట్కూరు మండలంలోని గ్రామాలలోని రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడితో జీలుగ విత్తనాలు పంపిణి చేస్తున్నట్లుగా మండల వ్యవసాయశాఖ అధికారిణి బి.శ్రావణి తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ జిరాక్స్ కాపీలతో రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె తెలిపారు. 10 కేజీల బ్యాగ్ ధర రూ.790 లు కాగా 50శాతం సబ్సిడితో రూ.395లకే రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. జీలుగ విత్తనాలను పచ్చి రొట్టే ఎరువులా ఉపయోగించడం వలన భూమి సాంద్రత పెరుగుతుందని ఏఓ తెలిపారు.

## లక్ష్మాపురంలో తాగునీటి సరఫరాకోసం ప్రత్యేక చర్యలు

**పగిడ్యాల, మే 11,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో తాగునీటి సరఫరా కోసం ప్రత్యేకంగా గురువారం చర్యలు చేపట్టారు. ఇటీవల గాలులతో కూడిన వర్షాలవల్ల సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ వద్ద ఉన్నట్రాన్స్‌ఫార్మర్ పెయిల్ కావడంతో గత రెండు రోజుల నుంచి నీటిసరఫరా నిలిచిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్ ను కర్నూలు కి పంపించి మరమ్మత్తులు చేపట్టినట్లు మండల అర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ తెలిపారు. ఈలోపల నీటిసరఫరా కు అంతరాయం ఏర్పడకుండా లక్ష్మాపురం గ్రామంలో షరీఫ్ వ్యవసాయబావి నుంచి ప్రత్యేకంగా పైపులైన్ వేసి నీటిసరఫరా ఏర్పాటు చేశారు. ఈ పనులను మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి సమతాయశోధర, పర్యవేక్షించారు.అదేవిధంగా ప్రాతకోట, పగిడ్యాల గ్రామాలలో ప్రజలకు నీటిసమస్య తలెత్తకుండా సర్పంచ్‌లు చర్యలకు శ్రీకారం చుట్టారు.

## సచివాలయాలు ఆకస్మిక తనిఖీ



**హొళగుంద,మే 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో సచివాలయం-1,2,3లను తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఎంపిడిఓ దాసునాయక్‌లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సచివాలయాల్లో రికార్డులు,ఉద్యోగుల హాజరు పట్టిక పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. అలాగే సచివాలయాలకు పని నిమిత్తం వచ్చే ప్రజలతో నవ్వుతూ మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సచివాలయంలో పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులకు తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ వాలంటరీలు కూడ తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. లేనియడల మెమోలు అందించి వాలంటరీ విధుల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. కొంతమంది వాలంటరీలు సమావేశాలకు హాజరు కావడం లేదని మండిపడ్డారు. సమావేశాలకు హాజరు కాకపోతే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు గ్రామస్తులకు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. ఇలాగైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉపాధి హామీ పరిరక్షణకై ఉద్యమించాలి

**నందికొట్కూరు,మే 11,ప్రభాతవార్త:** ఉపాధి హామీ పనుల పరిరక్షణకై ఉపాధి కూలీలంత ఐక్యంగా ఉద్యమించాలని వ్యా.కా.స. జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం మండల పరిధిలోని 10.బొల్లవరంలో జరుగుతున్న ఉపాధి పనులను జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ పరిశీలించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పడుతున్నదని, బడ్జెట్‌లో 30 శాతం కోత విధించిందని, ఉపాధి కూలీల హాజరు ఆన్‌లైన్లో తీసుకోవాలని, పోటో యాప్‌ను ప్రవేశ పెట్టిందని, ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. అలాగే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, పనుల ప్రాంతంలో కనీస వసతులు నీళ్ళు, నీడ ఏర్పాటు చేయాలని ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పిస్తూ రూ.600 వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకై ఈ నెల 15న కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, కిషోర్, బాలనాగన్న, తలారి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.


**YEMMIGANUR MUNICIPALITY**

**e-procurement Tender Notice**

Tender Notice No.1 (Re-Call Tenders)/Gadapa Gadapaku Mana Prabhuthwam-2022-23 & General Fund/E1, dt.11-05-2023

| | | |
|---|---|---|
| 1 | Total No. of Work | 2nd Call - 3 Nos<br>4th Call - 4 Nos<br>5th Call - 3 Nos |
| 2 | Value of Work | 120.67Lakhs |
| 3 | Bid document download starting date | 12-05-2023 at 10.30 A.M |
| 4 | Bid document download end date | 29-05-2023 at 3.00 P.M |
| 5 | Last Date & Time for receipt of Bids | 29-05-2023 at 3.30 P.M |
| 6 | Commercial Bid opening Date | 29-05-2023 at 4.00 P.M |
| 7 | Name & Address of the Concerned Officer | Commissioner, Yemmiganur Municipality,Yemmiganur. Ph. No.08512-255050 Fax: 08512-228050 Email: mc.yemmiganur@cdma.gov.in |

The details of name of work, Tender document, Eligibility Criteria. Bid Submission &Price Bid opening date and EMD details etc., may be seen on e-procurement market place available @eprocurement.gov.in

Commissioner
Yemmiganur Municipality



**DEBTS RECOVERY TRIBUNAL-II**

1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD

O.A.NO. 798 OF 2022

Between:

PUNJAB NATIONAL BANK, ....Applicant Bank

AND

Sri. Sony Digi Press & others ...Defendants.

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

1. M/s. Sony Digi Press
Rep by its sole prop Mrs.Sharakonda Bindu, #40/304, KJ Complex, The Mourya Inn, Kurnool, Andhra Pradesh-518003 (Borrower)
2. Sri. Sharakonda Bindu D/o. S. Zakaiah, H No.45-24R-33-1, Sri Krishna Colony, Ashok Nagar, Kurnool, Andhra Pradesh-518001 (PAN No: JBVPS5229C) (Proprietor of Borrowing concern) 3. Sri. B. Anil Kumar S/o B. Victor David H No. 40/22 B, Bengarpeta, Kurnool, Andhra Pradesh Also at
Sri. B. Anil Kumar S/o B. Victor David, PH maistre, Kurnool Muncipal Corporation Kurnool, Andhra Pradesh (Guarantor Concern)
4. Sri. S Venkateshwarlu S/o S. Zakaiah H No.45-24R-31-1, Sri Krishna Colony, Ashok Nagar, Kurnool Andhrapradesh-518001 (PAN No:AEDPV2974D) (Guarantor Concern)

Take notice that the Applicant has instituted the above application under Section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against the above named Defendants for recovery of a sum of Rs.27,10,661/- ps together with current and future interest, costs and for other reliefs.

The above mentioned Defendants are therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorised agent, in support of his defense to show cause on 15.05.2023 at 10.30 AM, as to why reliefs prayed for should not be granted. Take Notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 29 th day of March, 2023.

REGISTRAR, Debts Recovery Tribunal – 2
1st Floor, Triveni Complex, Abids, Hyderabad.

# ధనార్జనే ధ్యేయంగా పనిచేసే డాక్టర్లు వద్దు....



- ప్రజాసేవ చేసే డాక్టర్లే ముద్దు
- ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే

**ఆదోనిలీగల్, మే11, ప్రభాతవార్త ;** ధనార్జనే ధ్యేయంగా పనిచేసే డాక్టర్లు మనకొద్దని, మానవతా దృక్పథంతో ప్రజలకు సేవలు అందించే డాక్టర్లే ముద్దు అని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆదోని ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ లింగన్న అధ్యక్షతన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఆస్పత్రికి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే డాక్టర్లు చేతనైతే విధులు నిర్వర్తించండి అని, లేదా రాజీనామా చేయాలని సూచించారు. ఒకరిద్దరు డాక్టర్ల వల్ల ఆస్పత్రికి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంటే తాను సహించబోనని చెప్పారు. ఏరియా ఆస్పత్రి అంటేనే ప్రజల్లో తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం, చెడ్డపేరు ఉందన్నారు. ఆస్పత్రిలో చికిత్సలు పొందే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించడం, వివిధ జబ్బులతో ఆస్పత్రిలో చేరిన రోగులను వివిధ కారణాలను చూపుతూ ప్రయివేట్ ఆస్పత్రులకు తరలించి వైద్యం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. చేతనైతే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం చేయాలని లేదా కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేయాలే తప్పా ప్రయివేట్ ఆస్పత్రులతో ఒప్పందాలు కుదుర్చుకొని వ్యాపారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎక్స్‌రే, సిటీ స్కాన్ కోసం రెఫర్ చేయడం ఏమిటని ఎమ్మెల్యే డాక్టర్లను ప్రశ్నించారు. జలుబు, జ్వరం చేసి తలనొప్పిగా ఉందని ఆస్పత్రికి వస్తే సిటీ స్కాన్ చేయించుకురావాలని చెప్పడం మంచి పద్ధతి కాదన్నరు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా నాడు-నేడు పథకాన్ని ప్రవేశపెట్టి కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తూ కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా వైద్యసేవలు అందించాలని సంకల్పిస్తుండగా కొంతమంది డాక్టర్ల వల్ల చెడ్డపేరు రావడం సహించరానిదన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకుని సక్రమంగా పని చేయాలన్నారు. ఆస్పత్రికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ బాలమురళీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, శోభాలత, డాక్టర్లు నగేష్, పద్మకుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అశేష భక్తజనుల మధ్య ముగిసిన కుంభాభిషేకం,చండీ హోమం



**నందికొట్కూరు,మే 11,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాసవి కన్యక పరమేశ్వరీ దేవి ఆలయం ఆవరణంలో ఈ నెల 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరుగుతున్న మహోత్సవ కార్యక్రమాలు అశేష భక్తజనుల మధ్య ముగిసాయి. గురువారం చివరి రోజు శ్రీదుర్గా పీఠాధిపతులు శ్రీశ్రీబాస్కరస్వామి ఆధ్వర్యంలో పూజ్యశ్రీ శ్రీశ్రీ శివయోగీంద్ర సరస్వతి ఆశీర్వాదంతో కుంభాభిషేకం, సంప్రోక్షణ, శతచండీ హోమము, ధ్వజస్థంభం ప్రతిష్ట, నాగమయ్యల ప్రతిష్ట, బచ్చాల ఎల్లమ్మ ప్రతిష్ట అనంతరం కుంభాభిషేకం, అలాగే అమ్మవారికి విశేష అభిషేకాలు అర్చకులు ధనుంజయశర్మ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగసత ్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి జయరామక్రిష్ణ, యువజన సంఘం అధ్యక్షులు శ్రీనువాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'భారీ ప్రైజ్‌మనీ'తో డోన్‌లో షటిల్ టోర్నమెంట్



**డోన్, మే 11, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలో రెండు జిల్లాలు (నంద్యాల, కర్నూలు) స్థాయిలో షటిల్ బాడ్మింటన్ డబుల్స్ పోటీలను పెద్దఎత్తున నిర్వహించేందుకు ఇటీవలికాలంలో డోన్ ప్రాంతంలో ప్రముఖ బిల్డర్స్‌గా పేరొందుతున్న శుభం విల్లా హోమ్స్ అండ్ డెవలపర్స్ మేనేజ్‌మెంట్ ముందుకొచ్చింది. రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి సుమారు రూ.3కోట్ల రూపాయల వ్యయంతో డోన్ పట్టణంలో దాదాపు జాతీయస్థాయి పోటీలను ప్రదర్శించేందుకు వీలైన ఇండోర్ స్టేడియంను అధునాతన పరికరాలను ఉపయోగించి నిర్మించడంతోపాటు దానికి బుగ్గన శేషారెడ్డి మెమోరియల్ ఇండోర్‌స్టేడియంగా నామకరణం చేస్తూ పెద్దఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రస్తుతం అక్కడ అండర్ 17 బాలబాలికలకు మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ ఆద్వర్యంలో షటిల్ శిక్షణలో బాగంగా సమ్మర్‌క్యాంప్ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మెరికల్లాంటి క్రీడాకారులను తయారుచేసే ఉద్దేశ్యంతో అక్కడ ఈ వేసవిక్యాంప్‌ను నిర్వహిస్తున్నారు. అన్ని సదుపాయాలతో స్టేడియంను నిర్మించిన కారణంగా అందుకు అనుగుణంగా ఒక మెగా షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహించి ఈ స్టేడియంను రెండు జిల్లాల క్రీడాకారులకు పరిచయం చేసే ఉద్దేశ్యంతో స్పందించిన ప్రముఖ శుభం విల్లా హోమ్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్స్ అయినటువంటి కొంగటి ప్రశాంత్, కమలాపురం సర్పంచ్ అర్జున్‌రెడ్డిలు స్పందించి స్టేడియం నిర్మాణానికి అనుగుణంగా ఆ స్థాయిలోనే టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు తగు ప్రైజ్‌మనీని ప్రకటించి పోటీల నిర్వహణకు సారథ్యం వహిస్తున్నారు.

**ఈనెల 27,28 తేదీల్లో మెగా షటిల్ టోర్నమెంట్:** మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ అభ్యర్థనతో పోటీల నిర్వహణకు హోం డెవలపర్స్ అర్జున్‌రెడ్డి, ప్రశాంత్‌లు ముందుకు రావడంతో టోర్నమెంట్ ఖరారు తేదీలను గురువారం ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ప్రకటించారు. రెండు రోజులపాటు షటిల్ డబుల్స్ పోటీలను మూడు కేటగిరీల్లో నిర్వహిస్తున్నామని రాజేష్ చెప్పారు. ఓపన్ టు ఆల్, 30నుంచి 40, 40కి పైగా వయస్సుగల మూడు గ్రూపులను మూడు కేటగిరీలుగా విభజించినట్లు చెప్పారు. విజేతలకు మూడు కేటగిరీల్లో సుమారు రూ.2లక్షల నగదును బహుకరించనున్నట్లు రాజేష్ చెప్పారు.

**ప్రతి కేటగిరి విన్నర్స్‌కు రూ.25వేలు:** ప్రతి కేటగిరీలో విన్నర్స్ పొందిన జట్టుకు రూ.25వేల ప్రైజ్‌మనీ, రన్నర్స్‌కు రూ.15వేల ప్రైజ్‌మనీ, సెమీఫైనల్స్‌లో ఓడిపోయిన ప్రతి జట్టుకు రూ.7500 ప్రైజ్‌మనీ మొత్తం రూ.లక్షా 60వేల నగదు బహుమతులతోపాటు ఇతరత్రా బెస్ట్ ప్లేయర్స్ అవార్డులు కలిపి దాదాపు 2లక్షల నగదును విజేతలకు అందజేస్తున్నారు. ఇంత పెద్దమొత్తం ప్రైజ్‌మనీతో డోన్ పట్టణంలో షటిల్ పోటీలు నిర్వహించడం ఇదే ప్రథమం కావడంతో ఈ పోటీలకు ప్రముఖంగా చర్చకు వస్తున్నాయనడంలో సందేహంలేదు. నంద్యాల, కర్నూలు జిల్లాకు చెందిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలన్న నిబంధనను కఠినంగా అమలుచేస్తామని రాజేష్ చెప్పారు. కార్యక్రమంలో క్రీడాకారులు వెంకటరాం, కిరాణం కుమార్, ప్రైవేట్ లెక్చరర్స్ అసోషియేటన్ అధ్యక్షులు చంద్ర, అనార్, టీచర్ జానకిరాం, జహీర్ నాగరాజు, వెటరన్ ప్లేయర్స్ ఎంఇఓ ప్రభాకర్, కెయి చంద్రమౌళిగౌడ్, కానిస్టేబుల్ శీను తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపుకు ఆంజనేయస్వామి అభయం ఇస్తాడు -మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల విద్య, మే 11, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావడానికి అంజనేయస్వామి అభయం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. గురవారం నంద్యాల నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండల కానాలపల్లె గ్రామంలో శ్రీఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భూమా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంగాఉన్నారని పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, డిజిల్, అర్టీసి చార్జీలు పెంచి ప్రజల నెత్తిన భారం మోపారని అరోపించారు. ఈప్రజల వ్యతిరేకత చుస్తుంటే టిడిపి గెలుపు తథ్యంగా నిలుస్తుందని తెలుస్తోందన్నారు. గ్రామంలోవీధుల వెంట తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో గ్రామపెద్దలు పార్టీ నాయకులు లక్ష్మీరెడ్డి, భూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, తులశీశ్వర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ పోల్ కో-అర్డినేటర్ కుందూరు శివరామిరెడ్డి,మండల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతికి ఎమ్మెల్యే నివాళి



**శిరివెళ్ల, మే 11, ప్రభాతవార్త:** శిరివెళ్ల మండల పరిధిలోని గుండంపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సదాశివారెడ్డి గురువారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అనారోగ్య కారణాల రీత్యా హైదరాబాద్, కర్నూలు నగరాల్లో వైద్యచికిత్సలు చేయించినప్పటికి కోలుకోలేక తుదిశ్వాస విడిచారు. సదాశివారెడ్డి గంగుల కుటుంబానికి ముఖ్య అనుచరునిగా ముఖ్య నాయకునిగా ఉంటూ గుండంపాడు గ్రామ సమీప పల్లెలో మంచి పేరు సంపాదించారని ఆయన లేనిలోటును తీర్చలేనిదని పలువురు ప్రముఖులు కొనియాడారు. మాజీ సర్పంచ్ సదాశివారెడ్డి భౌతికాయంపై ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పలువురు నాయకులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఆయన లేనిలోటు తీర్చలేనిదని కొనియాడుతూ నివాళ్లు అర్పించారు.

# పదవతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ తరగతులు



- యుద్ధ ప్రాతిపదికన నాడు నేడు పనులు
- పాఠశాల ప్రారంభరోజే జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణి
- జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్

**నంద్యాల విద్య, మే 11, ప్రభాతవార్త:** ఇటీవల పదవతరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో రెమిడియల్ తరగతులు నిర్వహించి జూలైలో నిర్వహించనున్న సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే విధంగా విద్యాబోధన జరపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధికారులను అదేశించారు. వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో గురువారం రెమిడియల్ తరగతులు, ప్రగతి పనులపై కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఇంచార్జీ డిఇఓ మహబూబ్ బేగ్, సమగ్ర శిక్షాఅభియాన్ సెక్టోరియల్ అధికారి లలిత, డోన్ డిప్యూటి డిఇఓ క్రిష్టఫర్, డివిఇఓ సుజాతల అధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెమిడియల్ తరగతులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు ప్రతిరోజు తరగతులు నిర్వహించాలని ఎంఇఓలు, హెచ్ఎంలు తనిఖీలు చేయాలన్నారు. నాడు నేడు పథకం కింద చేపట్టిన చిన్నాపెద్ద మరమ్మత్తుల పనులు జూన్ 10 లోపు పూర్తిచేయాలన్నారు. పాఠశాలలో పెద్ద చిన్న మరమ్మత్తులు కిచెన్ షెడ్లు, రూఫ్ సీలింగ్ టాయిలెట్ల నిర్మాణం, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో విద్యుత్‌దీకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. నాడు నేడు పనులకు నిధుల కొరత లేదని పనులపై ప్రతిరోజు ఫోటోలు తీసి పంపాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత అడ్మిషన్ల భర్తీ నిమిత్తం విస్తృత ప్రచారం కల్పించి తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలన్నారు. బడిబయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకునుటప్పుడు వారి అధార్ కార్డు, పుట్టినతేది సర్టిఫికెట్‌లు తీసుకోవాలని అడ్మిషన్ తీసుకునే తరగతికి తగు వయోపరిమితి ఉండేవిధంగా చూసుకోవాలని అధికారులను అదేశించారు. సమావేశంలో లైజన్ అఫీసర్ దానం, సమగ్ర శిక్షా ఈఈ ఈశ్వరయ్య, మున్సిపల్ ఈఈ గంగాధర్‌లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల అన్‌లైన్ గడువు పొడిగించాలి



**నంద్యాల టెక్కె, మే 11, ప్రభాతవార్త:** ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కోసం అన్‌లైన్ ప్రక్రియ ధరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్వర్యంలో గురువారం ఐ అండ్ పిఆర్ ఇంచార్జీ పి మల్లిఖార్జునకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గడువు పొడిగింపై జిల్లా అక్రిడేషన్ ఈనెల 15 వరకు అన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవడానికి ఛైర్మన్ జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ దృష్టికి తీసుకెళ్లాలని కోరగా వెసులబాటు కల్పించేలా కృషిచేస్తామని జిల్లా పౌరసంబంధాల శాఖ డిప్యూటి డైరెక్టరు మల్లిఖార్జున ఏపీడబ్ల్యుజేఎఫ్ ప్రతినిధి బృందానికి తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబరు డి మౌలాలి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మాదాల శ్రీనివాసులు, జిల్లా నాయకులు వార్త స్టాఫ్ రిపోర్టర్ నాగవర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శులు శివ, జగన్‌మోహన్, పట్టణ సహాయ కార్యదర్శులు మల్లిఖార్జున, ఇక్బాల్, జయప్రకాష్, మరియదాస్ తదితరులు పాల్గొన్నారు.


## బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యం

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**కర్నూలు రూరల్,మే 11,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ జెరదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నూతనపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సుధాకర్ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబానికి ప్రభుత్వం ఎంత ఆర్థిక లబ్ది చేకూర్చిందో ఇంటి యజమానులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సిఎం జగనన్న ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేశాడని,దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలను ప్రజల కోసం ప్రవేశపెట్టలేదని అలాగే దేశంలో ఎంతోమంది సిఎంలు మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పరిశీలిస్తూ వారి రాష్ట్రంలో కూడా ఈ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎమ్మెల్యే సుధాకర్ వృద్దులు,మహిళలు,బడికి వెళ్లే చిన్నారులను,కాలేజీ విద్యార్థులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ అమ్మఒడి, ఫీజురీయింబర్స్‌మెంట్,అవ్వతాతలకు పెన్షన్,గర్భిణిస్త్రీలు,మహిళలకు ప్రత్యేకమైన పథకాల ద్వారా ఆర్థిక లబ్ది పథకాలు అందుతున్నాయా..లేదా..అని ప్రతి ఇంటికి వెళ్లి మహిళలు,గ్రామస్థులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఏవైనా పథకాలు రాకుండ ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ,మండల స్థాయి అధికారులు,కర్నూలు మండల జడ్‌పిటిసి ప్రసన్నకుమార్,నూతనపల్లె మాజీ సర్పంచ్ బాలస్వామి,పసుపల కొట్టమొల్ల భాష,మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు,శేషిరెడ్డి,గ్రామ సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠా మహోత్సవం



**పాములపాడు రూరల్,మే11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో గురువారం గంగమ్మ తల్లి విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.అర్చకులు వేదమంత్రాలతో విగ్రహప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం గ్రామపెద్దలు భక్తాదులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామపెద్దలు మాట్లాడుతూ గంగమ్మతల్లి కృపాకటాక్షాలతో గ్రామప్రజలు సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## రాష్టానికి శనిగ్రహంలా బిజెపి... వైకాపా టిడిపిలు రాహుకేతువులు

-రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా ....ప్రత్యేక హోదా అమలు
-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి



**నంద్యాల, మే 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి ఒక శనిగ్రహంలా, వైకాపా, టిడిపిలు రాహుకేతువులుగా దాపురించాయని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో మళ్లికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత రావాల్సిన ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్‌పార్టీ నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు లక్ష్మీనరసింహాయాదవ్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు రూ.6 వేలు అర్థికసాయం అందిస్తామని సంజీవినిలాంటి ప్రత్యేక హోదా ఇస్తామని, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజి అమలుచేస్తామని, పోలవరం, కడప జిల్లాల్లో స్టీల్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా ఉన్న ఈ పార్టీలను ఓడించాలంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తప్ప ఈరాష్ట్రం బాగుపడదన్నారు. ప్రాంతీయపార్టీలకు ప్రత్యేకహోదా ఇచ్చే శక్తిలేదు, తెచ్చే శక్తిలేదని విభజన చట్టంలోని ఏ అంశాన్ని అమలుచేసే శక్తి ఈపార్టీలకు లేదని విమర్శించారు. దేశాన్ని అమ్మకానికి పెట్టిన బిజెపి మూలంగా నిరుద్యోగం, పెరిగిపోయిందని పెట్రోల్ డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు సామాన్యునికి అందుబాటులో లేవన్నారు. బిజెపి కక్ష రాజకీయాలు ఎకువ అయ్యాయని ప్రజలకు అచ్చేదీన్ బదులు ఛచ్చేధీన్‌లు దాపురించాయని అరోపించారు. సమావేశంలో నంద్యాల పార్లమెంటు టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్‌రావు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు పఠాన్ హాబిబ్‌ఖాన్, ఆళ్లగడ్డ సమన్వయ కర్త గంధం మల్లేశ్వర్‌రెడ్డి, ఎస్సీసెల్ కార్యదర్శి కరాటే బాలకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షులు ఆనందరావు, బండిఆత్మకూరు మండల అధ్యక్షులు బజ్జార రవితో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనా న్నరు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**బనగానపల్లె,మే11,ప్రభాతవార్త:** బనగానపల్లె-అవుకు మార్గంలో షిరిడి సాయిబాబా ఆలయ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు మండలం లింగంబోడు గ్రామానికి చెందిన మల్లికార్జున(20)అనే యువకుడు దుర్మరణం చెందాడు.బనగానపల్లె ఎస్ఐ వీరాంజనేయులు తెలిపిన వివరాల మేరకు యువకుడు మల్లికార్జున బుధవారం రాత్రి బనగానపల్లె నుంచి లింగంబోడుకు మోటర్ సైకిల్ పై వెలుతుండగా బనగానపల్లె శివార్లలోని సాయిబాబా ఆలయ సమీపంలో గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొనిందని తెలిపారు.ఈ ప్రమాదంలో మల్లికార్జునతోపాటు మరో ఇద్దరు గాయపడినట్లు ఆయన తెలియజేశారు.తీవ్రంగా గాయపడిన మల్లికార్జునను మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని తెలియజేశారు.గాయపడిన మరో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తన సొంత వాహనంలో నంద్యాలకు పంపారు.

**మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భరోసా :** ప్రమాదంలో మృతి చెందిన మల్లికార్జున సమాచారం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి మార్చురీలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించారు.ప్రమాదం జరిగిన తీరును పోలీసులను,బంధువులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ తమ స్వగ్రామం గుండ్లశింగవరం గ్రామ సమీపంలో ఉన్న లింగంబోడు ప్రజలు తమకు ఎంతో ఆప్తులని ఆ గ్రామం కూడా తమ సొంత గ్రామంలాంటిదేనని ఆయన తెలియజేశారు.గ్రామంలో ఏ సమస్య వచ్చినా ప్రజలు తమ వద్దకే వస్తారని గుర్తు చేశారు.మల్లికార్జున చిన్న వయస్సులో మృతి చెందడం బాధాకరమైన విషయమని వారి కుటుంబానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే తెలియజేశారు.

## ప్రభుత్వ మద్యం దుకాణంలో చోరీ



**జూపాడుబంగ్లా, మే 11 , ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుకాణం పైకప్పు రేకులను దుండగులు కోసి రంధ్రం చేసుకుని దుకాణంలోకి ప్రవేశించి లాకర్లో పెట్టిన 3,07,000లు అపహరించుకుని వెళ్లారు.గురువారం ఉదయం సేల్స్ మేనేజర్ సురేష్ దుకాణం షెట్టర్ తెరవగా లాకర్ ఓపన్ చేసివుండటాన్ని గమనించి సూపర్‌వైజర్ పరమేష్,మరో సేల్స్ మేనేజర్ రవిలకు సమాచారం ఇచ్చాడు. దీంతో వెంటనే దుకాణం వద్దకు చేరుకున్న వారు బుధవారం రోజు జరిగిన మద్యం విక్రయాలకు సంబందించిన మొత్తం సొమ్ము చోరీకి గురైందని ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. మద్యం దుకాణంలో చోరీ జరిగిందని వారు స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బుదవారం రాత్రి మద్యం విక్రయాలు పూర్తైన తరువాత సొమ్ము మొత్తం లాకర్లో పెట్టి తాళం వేయకుండా వెళ్లినట్లు దుకాణం నిర్వాహకులు తెలపడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే విధంగా,గురువారం తెల్ల వారు జాము 5.30 గంటల వరకు వాచ్‌మెన్ సుంకన్న దుకాణం వద్ద కాపాల ఉన్నట్లు తెలిపారు. మద్యం దుకాణంలో నగదు చోరీ కావడానికి కారణం దుకాణం నిర్వాహకుల పనే వుంటుందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటకి దుకాణంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారా ?ఇంటిదొంగలే పథకం ప్రకారం చోరీకి పాల్పడ్డారా ? అనేది పోలీసులు విచారణలో తెలియాల్సి వుంది.